REGD. NO. M. 3152    వెల 3 అణాలు    ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 42
★
19—10—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఆంధ్ర రాజకీయాలనుండి శ్రీప్రకాశం విరమణ?

## ఆంధ్ర ప్రజాపార్టీ పెత్తనం తెన్నేటికి అప్పగిస్తారా?

(మా విజయవాడ విలేఖరి)

ప్రకాశంగారి ఆరోగ్యం వెంట్రుకెండటి సాఫీగా యుండే దెబ్బ తినటం!

83 సంవత్సరాలు, ఒక తలనొప్పిగాని, జ్వరంగాని, చివరకు జలుబుగూడ లేకుండా నిరాఘాటంగా నడచిన శ్రీ ప్రకాశం జీవయంత్రానికి, యిటీవల పుట్టిన రాచపుండు బ్రేక్ వేసింది! అప్పటినుండీ ఆయన ఆరోగ్యం కోలుకుంటూనేవున్నా, వెనకటి ఉత్సాహ శక్తులు ఆయనలో కనిపించుటలేదు! ఆయనకొచ్చిన వ్యాధి సామాన్యమైనది కాదు.

ఈ జబ్బు శ్రీ ప్రకాశంలో ఒక క్రొత్త మార్పు తెచ్చిందనిపిస్తున్నది!

అది రాజకీయాస్త్ర సన్యాసమనే క్రొత్త ఆలోచన.

కాని పంతులుగారికి అది సాధ్యమయ్యే పనా? జీవితమంతా రాజకీయాలలో గడిపిన పంతులుగారికి రాజకీయాల విరమణ అంత తేలికైనది కాదుగదా!

ఆయన్ను మా నియోజకవర్గంలోకి రమ్మంటే మా నియోజకవర్గంలోకి అభ్యర్థిగా రమ్మని ఆంధ్రదేశం నలుమూలలనుండి కోరుతుంటున్నారు. కాని ఆయన యెలెక్షన్లలో పోటీ చేయుటమా? లేదా అనే విషయంగూడ యింకా నిశ్చయించుకోలేదట.

అథవా యెలెక్షన్లలో పోటీ చేయాలనుకుంటే మద్రాసులోనే పోటీచేసి గెలవాలట!

ప్రకాశంగారికి కాంగ్రెస్ పోటీపెట్టక పోవచ్చునంటున్నారు. ఇదే సంభవమైతే, దానికి ప్రతిఫలంగా ఆయనకు నచ్చిన కాంగ్రెస్ అభ్యర్థులకు, ప్రజాపార్టీ పోటీ పెట్టక పోవచ్చునంటున్నారు.

ఇట్లావుంటే కేరళ లేక ఒక పుకారు బయలుదేరింది విజయవాడలో-

రంగా, ప్రకాశములు కలసిపోయినారని, ఎన్నికలలో యిరువురూ కలసి, యేకోన్ముఖంగా పనిచేయుటకే నిశ్చయించుకున్నారని వదంతి ప్రబలింది!

ఇక్కడ 16 తేది సమావేశమైన రంగాగారి రైతుకూలీ ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశాలకు హాజరైనవారిలో మారనోత్సాహం కన్పించుటకు యిదొక ముఖ్యహేతువని తెలుస్తున్నది!

ప్రకాశంగారుమాత్రం వెనక కాంగ్రెస్ కు గాంధీజీవున్నట్లు ప్రజాపార్టీకి సచివుడు, సహచరుడు, మిత్రుడుగనేగాక తిరుగులేని నాయకుడుగా వుంటూ, కార్యభారమంతా శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి భుజస్కంధాలపై వేస్తారని తెలుస్తోంది! దీనివల్ల ప్రజాపార్టీకి క్రొత్త బిగువు పట్టుకుందని తన అనుచరులుగూడ అనుకుంటే ఉభయ ప్రజాపార్టీల సంయుక్త ప్రతిఘటనకు యీ చర్య దోహదకారియని యెంచబడుతున్నది. దీని సాధ్యాసాధ్యాలు, సాధకబాధకాలనుగురించి 22 తేది మద్రాసు సమావేశంలో చర్చిస్తారట! గోపాలరెడ్డి, ఖైరుర్లా చలపతిరావుగారలుమాత్రం యీ విషయంలో తమ కృషి సాగిస్తూనేవున్నారు.



## పాకిస్థాన్ మంత్రివర్గం

లియాఖత్ అలీఖాన్ స్థానే గవర్నర్ జనరల్ నజీముద్దీన్ పాకిస్థాన్ ప్రధానిగాగా. ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ గవర్నర్ జనరల్ వివాడు. పంజాబ్ గవర్నర్ రాబ్ నిష్తార్ తిరిగి పాకిస్థాన్ మంత్రివర్గంలో చేరవచ్చు.

# ప్రజాపార్టీకి అడుసుమల్లి, చల్లపల్లి మద్దత్తు!

క్రొత్తగా కాంగ్రెస్ లో చేరిన 'అడుసుమల్లి చల్లపల్లి' పార్టీలు కాంగ్రెసుపై తిరుగబడుతున్నాయి! దివి తాలూకాలో చల్లపల్లిరాజా, గుడివాడలో అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారలు ఇండిపెండెంటుగా పోటీచేస్తారట!

కాంగ్రెసుకు వ్యతిరేకంగా వుంటూవున్న రంగా - ప్రకాశంగారలతో మంతనాలుగూడ జరిపారట వీరిరువురు!

మొన్న 16 తేది అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారు రంగాగారితో మాట్లాడారు: చల్లపల్లి మనుష్యులుగూడ వచ్చి మాట్లాడిపోయారు.

ఈ మంతనాల ఫలితంగా గుడివాడ, దివి నియోజకవర్గాలలో జనరల్ సీట్లకు ప్రజాపార్టీ అభ్యర్థులు వుండరనీ, రిజర్వ్ స్థానాలలో మాత్రం ప్రజాపార్టీ అభ్యర్థులుంటారనీ తెలుస్తోంది.

అంతేకాన్నా, రంగా వర్గంవారు, 'పైవారిరువురుగూడ (అడుసుమల్లి, చల్లపల్లి) విరమించుకొని, వారికి అనుకూలురగు నచ్చిన యితరులను వారే అభ్యర్థులుగా నియమిస్తే బాగుంటుందేమో' యోచించమన్నారట! ఇది న్యాయమైన కోరికే అయినా, వారికి రుచించదందువల్ల పైవిధమైన యేర్పాటు జరిగిందని తెలుస్తోంది.

ఇదే నిజమైతే కమ్యూనిస్టు కాంగ్రెసుల విఫలమైనట్లేనన్న మాట!

తీరా నామినేషన్లు దాఖలయ్యేవరకు ఏదీ స్థిరంగాదంటూను మరికొందరు! కృష్ణా రాజకీయాల విశిష్టతే అదిగదా!

# చల్లపల్లితో కమ్యూనిస్టు పొత్తు

ఏరాయి అయితేయేం? పండ్లూడ కొట్టటానికి? అన్నట్లుంది కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుల తీరు! కాంగ్రెస్ ను ఓడించాలనే ఆంధకారంలో పడిపోయి, రాజాలు, రంగప్పలు, జమీందారులు, షావుకారులు-యెవరుపడితేవారితో యెలెక్షన్ సంధి చేసుకోటానికి ఉద్యుక్తులౌతున్నారు.

నిన్నటిదాకా యే చల్లపల్లి జమీందారుపైకే అభివృద్ధి నిరోధకుడుగా చిత్రించి ఉద్యమాలు సైతం చేశారో- ఆ చల్లపల్లి జమీందారుతోనే యెలెక్షన్ పొత్తుకు తయారయ్యారు!

కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి పాటి బ్రహ్మయ్యగారిని ఓడించే తలంపుతో, దివి నియోజకవర్గంలో చల్లపల్లి జమీందారును బలపరుస్తామని మంతనాలకు బయలుదేరారు! ప్రతిఫలంగా రిజర్వ్ సీటులోను, పార్లమెంటు సీటులోను తమ అభ్యర్థిని బలపరచమని రాజాగారిని కోరారట!

ప్రధాన రాజకీయ పక్షమును యేదో విధంగా, యెవ్వరితో కలసైనాసరే పడగొట్టేస్తే, ఆ తర్వాత యితర చిల్లర పార్టీలన్నింటినీ ఒకటివెనుక ఒకటిగా బలప్రదంగానైనా ఊడదీసి, తమ పెత్తనం కాజేయాలని వారి ఆలోచన!

కాబట్టి దేశాన్ని నియంతృత్వం ప్రమాదం నుండి తప్పించాలంటే, యితర పార్టీలు కాంగ్రెస్ తో పోటీపోటానికైనా సిద్ధపడవచ్చునుకాని తాత్కాలిక ప్రలోభాలకైనా కమ్యూనిస్టులతో మాత్రం కలవరాదు.

త్వరలో ★ ★ ★

'జమీన్ రైతు' ఎలక్షన్

దైనిక అనుబంధాలు

★

త్వరలో "జమీన్ రైతు" ఎలక్షన్ సప్లిమెంటులు ప్రతిరోజు వెలువడగలవు. అన్ని ముఖ్య కేంద్రాలలో ఏజంట్లు కావలెను.

# చిత్ర పరిశ్రమాభివృద్ధికి పాటిల్ కమిటీ సూచనలు

## పరిశ్రమను ప్రభుత్వపరం జేయుటకు ప్రాతికూల్యం

కేంద్రప్రభుత్వంచే 1949 లో నిర్మింపబడిన ఫిలిమ్ విచారణసంఘం సమర్పించిన నివేదికలో, పరిశ్రమపై అజమాయిషీకి, అన్ని ఫిలిమ్ వ్యవహారాలలో ప్రభుత్వానికి సలహా యిచ్చుటకు స్వతంత్ర ప్రతిపత్తిగలిగి, సర్వాధికారసమన్వితమైన ఫిలిమ్ కౌన్సిలును చట్టబద్ధంగా నిర్మించాలని సూచించింది. జాతీయంచేసే ప్రసక్తి యిప్పుడు తగదని అభిప్రాయం వెలిబుచ్చింది. చిత్రనిర్మాణంలో ఆర్థికంగా సహాయపడుటకు కొంత నిధి తగిన ఏర్పాటు జర గాలనిగూడా కమిటీ తెలియజేసింది.

### స్వతంత్ర ప్రతిపత్తితో ఫిలిమ్ కౌన్సిల్ నిర్మాణం - సహాయానికి ఫైనాన్సుబోర్డు స్థాపన



ఫిల్ము విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్

భారతప్రభుత్వంచే నియమింపబడ్డ ఫిలింవిచారణ సంఘము 1949 సెప్టెంబరు నుండి, దాదాపు 18 మాసాలపాటు కృషిచేసి 1,20,000 పదాలతో కూడిన ఒక నివేదికను సమర్పించింది.

ఈ కమిటీకి, బొంబాయి మేయరు, సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడైన యస్. కె. పాటిల్ అధ్యక్షుడు. ఇందులో పార్లమెంటు సభ్యుడు శ్రీ మోటూరు సత్యనారాయణ; చిత్రనిర్మాతలు: శాంతారాం, బి. యన్. సర్కార్, డా॥ ఆర్. పి త్రిపాఠి (సాగర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుడు), వి. శంకర్ (ప్రభుత్వ ప్రతినిధి) సభ్యులుగా పనిచేశారు.

కమిటీ దేశంలోని మద్రాసు, కలకత్తాలాంటి ముఖ్య సినిమా కేంద్రాలలో స్వయంగా విచారణ జరిపి, అధ్యక్షుడు పాటిల్ విదేశపర్యటనలలో సేకరించిన సమాచారాన్నిబట్టి కమిటీ ఈ నివేదిక తయారుచేసింది.

కమిటీ దాదాపు 10 కేంద్రాలలో సుమారు 339 మంది ప్రతినిధులను విచారించింది. చిత్ర పరిశ్రమ విషయంలో ప్రశ్నావళి పంపి వ్రాతమూలకంగా 238 సంఘాలు, వ్యక్తులనుండి అభిప్రాయాలను సేకరించింది. పత్రికలు, శాసన సభ్యులు, అధికారులు, విద్యావేత్తలు, సైనిక్కులు దాదాపు 225 మందినుండి "చిత్రపరిశ్రమ - ప్రజలు" అన్న విషయంలో కూడిన ప్రశ్నావళికి సమాధానం చెప్పించింది. ఇన్ని మార్గాలలో సమగ్రంగా సేకరించి, నివేదిక సమర్పించింది.

ప్రపంచంలో చిత్రపరిశ్రమయందు భారతదేశం రెండవస్థానం ఆక్రమించింది. ప్రజల విజ్ఞానాభివృద్ధికి, దేశపురోభివృద్ధికి చిత్రాలు ఎంతో దోహదమిస్తవి. చిత్రాలద్వారా సాధారణ ప్రజానీకంలో ఎంతో ప్రబోధం కల్గించదగిన అవకాశమున్నది. అందువల్లనే చిత్ర పరిశ్రమపట్ల ప్రతి ప్రభుత్వమూ శ్రద్ధవహిస్తుంది. మనదేశంలో యిది ప్రప్రథమయత్నం కాబట్టి పాటిల్ కమిటీ సూచనలు ప్రాముఖ్యాన్ని వహిస్తాయి.

కమిటీసూచించిన వాటిలో ముఖ్యమైనవి-

[1] చిత్రపరిశ్రమ, దానికి సంబంధించిన యితరవిషయాలు కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని, ఒక మంత్రికిందగాని, లేక ఒకే శాఖకిందగానివుంచి వాటి కార్యకలాపాలనంతా సమన్వయ పరచవలెను.

## చిత్రజగత్

[2] స్టూడియోలకు లైసెన్సులివ్వడం, నిర్మాతలపై పర్యవేక్షణ వుంచడం.

[3] చిత్రనిర్మాణానికి ముందు స్క్రిప్టు (కథ, సంభాషణలు మొదలగునవి) అంగీకారం పొందడం.

[4] ఈ పరిశ్రమలోవుండే 'ఎక్స్ట్రా'లకు తగిన రక్షణసౌకర్యాలు కలుగజేయడం.

[5] చిత్రరంగంలో వున్న నటులు, సాంకేతిక నిపుణులకు ఒక సంఘంస్థాపన,

—తరువాయి 9 వ పేజీలో



## ఫిలిం పరిశ్రమపై ప్రభుత్వ అజమాయిషీ కావాలని శ్రీ నాగయ్య

తెలుగు, తమిళ చిత్రరంగాలలో పాతొక చిరంగా ప్రతిభను ప్రదర్శించేనటుడు నాగయ్య తప్ప మరొకరు కనిపించరు. ఆతను నటించిన చిత్రాలలో ప్రతి చిత్రంలో ఆతనిని క్రొత్తరూపంలో చూస్తుంటాము. ఏ చిత్రంలోనూ ఆతనిలో పాతవాసనలు గోచరించవు మాదర్శనము. అలాంటి వుత్తమనటుడు నాగయ్య యిటీవల 'స్క్రీన్' అనే సినిమాపత్రిక ప్రతినిధికి సినిమా పరిశ్రమ విషయంలో తన అభిప్రాయాలను వ్యక్తపరచారు.

నాగయ్య అంటారు:- "చిత్రపరిశ్రమస్థితి ఏమీ స్పష్టతలేదు, ప్రతి వ్యాపారస్తులు, తరతర వర్తకులు, ఇంకా ఎక్కువ ధనం సంపాయించవచ్చునే కాంక్షతో యిందులో ప్రవేశించి, ఆ ఆశయసాధనకు కేవలంగూడా బలియిస్తారు.

"నేను మనం తీస్తున్న పెక్కు భారతీయ చిత్రాలకోసం బంధించినప్పుడు కళ దుర్వినియోగపరచబడుతున్నదని నేను ఖండిస్తాను. అయితే పోరాటంమీది లేకుంటే శాంతారాం ఆయనగారుంటే వేదిక్లోనే కళ, అక్షయత్వము, మనపురాణ కళాఖండాలను చిత్రాలద్వారా సమర్పించడం నేను లేదనను కాని ఈ పెట్టుబడిదార్లు, లక్ష్యగాములుకలకే ప్రాధాన్యవర్గాలలో యిలాటివాటి దొరలా ఆరుదు."

దీనికి విరుగుడునుగూర్చి చెబుతూ నాగయ్య: "పరిశ్రమపై పర్యవేక్షణాధికారం ప్రభుత్వాన్ని తీసుకోమనండి, హైస్కూల్సు, కాలేజీలు, క్లబ్బులు, కార్యాలయాలలో గుర్తింపబడిన నటులచాతుర్యంగల యువతీయువకులు ఎంతోమంది వున్నారు.

"ప్రభుత్వం తన శాఖదార్లను కమిటీలు,

—తరువాయి 9 వ పేజీలో

శాస్త్రీయమైన భృంగా మలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు



# సూడాన్, సూయజ్ ప్రాంతాలలో బ్రిటన్ కు సుడిగుండాలు

—:o:—

# ఈజిప్టుతో బ్రిటన్ ఇరుకునపడ్డది

మధ్యప్రాచ్య మాగాణిలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి దళాబ్దులుగా వుంటూవున్న ప్రాబల్యానికి కుడిఘడియలు సంప్రాప్తమవుతూ వున్నాయా? అనిపిస్తున్నది.

పర్షియా నూనె తగాదాలో కలనొప్పి పడుతున్న బ్రిటన్ కు నేడు ఈజిప్టులో కూడా ఎదురుదెబ్బపడింది. వుండుపై కారం జల్లినవిధంగా బ్రిటన్ అటు పర్షియాలో సేకాక యావదారబ్ లోకమంతటా నేడు అవమానాలను భరించవలసిన స్థితి దాపురించింది.

పర్షియాలోని నూనె పరిశ్రమను జాతీయకరణం చేయాలనే మహోద్యమం తీవ్రరూపం దాల్చటంతో మధ్యప్రాచ్య అరబ్ రాజ్యాలన్నీ మేల్కొంటున్నాయి. తమ తమ రాజ్యాలలో, బ్రిటన్ కాని, అమెరికాలకు కల అధికారాలన్నిటికీ ఉద్వాసన చెప్పాలనే ఒకతీవ్ర కాంక్ష వారికి కలిగింది.

-పర్షియాలో చమురు సమస్య!

-ఇరాక్ లో కూడా చమురు పేచీ రాజుకుంటోంది!

-సిరియాలో కూడా బ్రిటన్ ఆధిపత్యానికి ఎదురు సన్నాహం ప్రారంభించింది!

—ఇప్పుడు ఈజిప్టులో కూడా బ్రిటన్ కు ఇరకాటకం ఎదురైంది!

గడచిన రెండువారాలుగా ఈజిప్టు బ్రిటన్ సంబంధాలను గూర్చి చాలా ఉద్రిక్తమైన వార్తలు వెలువడుతూ వున్నాయి.

సూయజ్ కాలువపై పెత్తనం విషయం ఒకటి, సూడాన్ స్వాతంత్ర్యం ఒకటి.-ఈ రెండు సమస్యల పరంగా ఈజిప్టుకు, బ్రిటన్ కు మధ్య సంబంధాలు విషమించి, యుద్ధోన్ముఖంగా మళ్లుతున్న వార్తలు వస్తున్నాయి.

ఈ సందర్భంలో ఈ సమస్యల పూర్వాపర

## మధ్యప్రాచ్యప్రాజాపత్యం నుండి బ్రిటన్ కు ఉద్వాసన

సందర్భాలను ఇచట కొంత పర్యాలోకించుకోవటం మంచిది

○

బ్రిటన్ - ఈజిప్టు సంబంధాలు ఈనాటివి కావు. సుమారు ఒక శతాబ్దంనుండి అవి సాగుతూనే వస్తున్నవి.-

మరి యుద్ధాలనాటి ప్రసక్తిని అటుంచినా ఈజిప్టుపై బ్రిటన్ సర్వాధికారం చెలాయించడం ఇంచుమించుగా 1882 లోనే ఆరంభమైనదని చెప్పవచ్చు.

1914, డిసెంబరు 18 వ తేదిన బ్రిటన్, ఈజిప్టుకు ఒక ధర్మ కర్తృత్వ పరిపాలనను ఏర్పరచి, ఒకగణకమైన అధినివేశ స్వాతంత్ర్యం వంటి స్వాతంత్ర్యాన్ని ఈజిప్టుకొసగింది.

కాని, ఈజిప్టులో వాఫ్ద్ పార్టీ మేలుకొని జగ్లుల్ పాషా ఆధిపత్యంలో బ్రహ్మాండమైన స్వాతంత్ర్యోద్యమాన్ని లేవదీసింది. ఈ మహోద్యమం ఫలితంగా 1936 ఆగష్టు 26 వ తేదీని ఈజిప్టుకు సంపూర్ణ స్వరాజ్యాన్ని బ్రిటన్ ఒక సంధి ద్వారా సంక్రమింపజేసింది.

అయితే, ఈజిప్టుకు స్వాతంత్ర్యాన్ని ఇస్తూ బ్రిటన్ ఈజిప్టును రెండు ముక్కలుచేసి, అందొకటైన సూడాన్ పై తన హక్కును నిలుపుకొన్నది.

నాటి పరిస్థితులనుబట్టి ఈజిప్షియనులు బ్రిటన్ చర్యను ఆమోదించినా, రానురాను బ్రిటన్ పై తగువిధంగా వ్యతిరేకాందోళన చేస్తూనే వచ్చారు.

సూడాన్ ఈజిప్టులో ఒక భాగం. కాని, ఇది ప్రత్యేకంగా వుండే ప్రదేశం. కనుక బ్రిటన్ దీనిని తన అధికారంలో వుంచుకొని దానికి చేయరాని పనులన్నీ చేసింది; భూస్వాములను తయారుచేసి, వారిని తనకు తొత్తులుగా నిలుపుకొని, సూడాన్ భూభాగమంతటిని బ్రిటన్ దోచుకుంటున్నది. ప్రపంచ వాణిజ్యంలో అగ్రస్థానాన్ని ఆక్రమించే పత్తివంటి పదార్థం—అందులో ఆ పత్తి అత్యధికంగా పండే సూడాన్ వంటి భూభాగం తన చేతినుండి జారిపోవడంవల్ల, ఈజిప్షియనులకు అడుగడుగునా అసంతృప్తిగానే వున్నది.

అందుకు అనుగుణంగా సూడాన్ లో స్వాతంత్ర్యోద్యమంకూడా మొదలైంది. ఈ వుద్యమం ఈజిప్టు దౌత్యాధికారులకైనా కైనప్పటికీ దానితో ప్రమేయం పెట్టుకోక ఈజిప్టు దానిని బలపరుస్తూ వచ్చింది.

కొన్ని కొన్ని ఒడంబడికలద్వారా సూడాన్ పై కొన్ని రాజకీయపు హక్కులనుకూడా ఈజిప్టు బ్రిటన్ నుండి సంపాదించింది.

సూడాన్ కు గవర్నరును నియమించే అధికారం బ్రిటన్ కువున్నా ఆ నియామకం ఈజిప్టు ఆమోదంతో జరుగవలసివున్నది. ఇట్టివే మరికొన్ని రాజకీయాధికారాలు ఈజిప్టుకు సూడాన్ లోవున్నవి.

అయినప్పటికిని, అనగా, సూడాన్ లో రాజకీయపుహక్కులుకలిగి దాని స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరుస్తూవున్నప్పటికిని - ఈజిప్టు ఒత్తిడిని పరిగణించకుండా, బ్రిటన్, సూడాన్ స్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేస్తూవచ్చింది. చివరకు దానికి అధినివేశ స్వాతంత్ర్యాన్ని అయినా ప్రసాదించడానికి బ్రిటన్ సిద్ధపడ్డ లేదు. ఏవేవో కమీషనులు, విచారణసంఘాలు మొదలైనవాటిని నియమిస్తూ, సూడాన్ స్వారాజ్య వాంఛపై చన్నీళ్లు చల్లుతూవచ్చింది.

ఇట్టి పరిస్థితుల్లో, ఈజిప్టు తన అధికారాన్ని అతి స్వల్పమైనా, పురస్కరించుకొని, 1899 లో సూడాన్ విషయమై ఈజిప్టు బ్రిటన్ ల మధ్య జరిగిన ఒప్పందాన్ని గతవారంలో ఒక ప్రత్యేకశాసనంద్వారా రద్దుచేసింది. రద్దుచేస్తూ, సూడాన్ ఈజిప్టులో అంతర్భాగమేనని, దానిని వెంటనే అప్పగించివేయవలెనని ప్రకటించింది.

కాని సూడాన్ కు గవర్నర్ జనరల్ గా వున్న సర్ రాబర్ట్సన్ ఈ ప్రకటనను తిరస్కరించి, సూడాన్ పై ఈజిప్టు ఏమైనా చేయ చేసుకొంటే, దానిని ప్రతిఘటించితీరుతానని ప్రకటించాడు.

ఈజిప్టు ప్రభుత్వంలో సూడాన్ వ్యవహారాల మంత్రి ఇబ్రహీంఫరాగ్ పాషా గవర్నర్ జనరల్ కు అట్టిఅధికారంలేదని, ప్రజాభిప్రాయాన్ని గమనించియు, ఈజిప్టు సూడాన్ విషయంలో ప్రమేయం కల్పించుకొన్నదని ప్రకటించాడు.

—తరువాయి 9 వ పేజీలో


## మీ పొలంలో ప్రతిపనికీ పనిముట్లు

ఫెర్గుసన్ మీకు వీటిని అందివ్వగలదు

| | |
|---|---|
| 1 దున్నుటకు | పదిఅంగుళాల రెండుచాళ్ల నాగలి |
| 2 మట్టిని ఎత్తిపోయుటకు | మన్నుతోడు యంత్రము |
| 3 మీపొలంలో రవాణా సౌకర్యానికి | రవాణా పెట్టె |

—— ఇంకా అనేకం ——

### ఫెర్గుసన్ ట్రాక్టరు (24 H. P.)

(డీలరువద్ద, స్థానిక పన్నులుగాక)

వెల రూ 7,100/- లు

★ ★ ★ ★

డీలర్లు

కమానీ ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్

సాకర్ మన్షన్ — 2 జార్జ్ స్ట్రీట్

బ్రాడ్వే- మద్రాసు 2.




KAMANI ENGINEERING CORPORATION LTD. BALLARD ESTATE, BOMBAY.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 406 of 1935

# ఊసుపోక...

కాంగ్రెసేతర పక్షాలను తుడిచిపెట్టిన

ఢిల్లీ ఎలెక్షను సుడిగాలి!

మునిసిపల్ ఎన్నికలలో 50 కి 42 స్థానాలలో కాంగ్రెసు విజయం!

# జిల్లాలో ప్రజాపార్టీ అభివృద్ధినిరోధకధోరణి

## కరడుగట్టిన జస్టిస్‌పార్టీతో పొత్తు!-కమ్యూనిస్టులతో మంతనాలు

కాంగ్రెస్ ప్రతిపక్షాల

ప్రచార నిజస్వరూపం

★

బ. దరు నబు కోర్టులో

A. S. No. 9 of 1951

ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 167 of 51

# నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్‌పార్టీ అనుకూల వాతావరణం

## కోదండరామరెడ్డి రాపూరులో నిలుస్తాడా?

కడపటి వార్త

ఎలక్షను సన్నాహాలు

★

బందరు సబుకోర్టులో

O. S. 48 of 42 I. A. 1130, 1185 of 50.

# కాశ్మీర్ విషయంలో ప్రభుత్వపద్ధతి గిట్టకపోతే అప్పుడే రాజీనామా ఇవ్వకూడదా?

## లోకాభిరామాయణం

చుండిజగన్నాథం

విద్వత్వం పరివార్త్యత్వం విద్యయా అలం కృతోపి.........

ఆ మాట వాస్తవమే గాని, సరస్వతికి బ్రహ్మ బిడ్డయౌ. కేవలం మూర్ఖజనుడైనవాని ఏమిచేయు వలెను? భర్తృహరి ఈ ప్రశ్న వేయనూలేదు, అందుచేత దానికి జవాబు చెప్పనూలేదు. ఆయన దృష్టిలో మూర్ఖులు, దుర్జనులు వేర్వేరు తరగతులైనారు. మూఢ మానవుని మెప్పించుట బ్రహ్మ తరం గాదన్నాడు. విద్యచే భూషితుడయి వెల యుచున్ననూ, దుర్జనుని పొత్తు తగ్గదన్నాడు. కాని విద్యగలిగియు, మూర్ఖుడైనవాని ప్రసక్తి ఆయన తేలేదు.

కొండరు ఖడ్గండియూ మాడలేరు (పుట్టంధులు వలెం.) చెవులుండియూ వినలేరు (చెవిటి వారేమలు). చదువుండియూ గ్రహించలేరు (నిరక్షరాస్యుడు ఎంతో మెరుగు) అట్టివారిలో అగ్రతాంబూలం అంబేద్కరుకే అందగలదు నిస్సంకోచంగా.

ఆయనకు కాశ్మీర్ విషయంలో తనకు ప్రభుత్వం పద్ధతి గిట్టకపోతే, ఎన్నడో రాజీనామా ఇచ్చియుండవలసి వుండెను. తూర్పు బెంగాల్ విషయమైఎక్కువ శ్రద్ధ వహించాలనీ, కాశ్మీర్ గొడవతో ఇంతగా దిగివుండడం భావ్యం కాదని ఆయన అభిప్రాయమై వుంటే శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని అనుసరించవలసి వుండెను. కాశ్మీరును విడవడానికి శ్యామ్‌ప్రసాద్ అంగీకరించలేదు. కాని తూర్పు బెంగాల్ విషయమై ఇండియా

## విద్వత్తు, అంతకుమించుమూర్ఖ మహిమాతమైన వ్యక్తి అంబేత్కార్

ప్రభుత్వం ఎక్కువ పట్టుదల చూపలేదనే ఉద్దేశ్యంతోనూ, నెహ్రూ - లియాకత్ అలీ సంధి విఫలం కాగలదనే కారణంతో, ఆయన మంత్రి మండలినుంచి వైదొలిగినాడు. అట్లే అంబేద్కరూ చేయవలసి వుండెను.

అంబేద్కర్ తెలియజేసిన ఇతర అసంతృప్తి కారణాల విషయం ప్రధాన మంత్రికే బాగా తెలియవలెను. పని చేస్తావనే మంత్రికి ఇంకో శాఖ ఎందుకియ్యలేదు? హిందూకోడ్ బిల్లును ఆఖరుకు ఇలా ఎందుకు చేశారు? నెహ్రూ అంతరాత్మకే తెలియవలెను.

కాని, ఏ సందర్భంలోనూ తేకాన్ని శ్రమించే వాడేగదా కార్మికుడు రెండు మొక్కులు కేసిరమ్మని చెప్పరు. ఈ దేశంలో వుండే అల్పసంఖ్యాకుల పట్ల అంబేద్కరుకు వుండే ద్వేషం ఇంతలోపోదు. అది పోనంత వరకు, అతని సేవకు విలువ పూర్తిగా కలగడం అసంభవం.

అంతటి విద్వత్తూ, అంతకు మించిన మూర్ఖత్వం మరొకచోట మనకు కానరాదు.

★

రాజగోపాలాచారి మనిల్లూని మాకేదు గాయకేనీ క్రైమ్ బిల్లును చట్టం చేయించాడు. రెండేండ్లవరకు దాని జీవితం.

పత్రికలవారు తప్పుకేస్తే, సాధారణమైన శిక్షాస్మృతి ప్రకారం వారిని శిక్షించడానికి వీలున్నది, అది చాలును, ప్రత్యేక చట్టం (క్రిమినల్ (ప్రైస్) అక్టువలె) అక్కరలేదు - అని ఏకగ్రీవంగా పత్రికలవారన్నప్పటికీ, రాజాజీ మొదటి చిత్తముసాయిదా కొన్నిమార్పులు చేసి, ఆఖరుకు చట్టం తెచ్చాడు.

కామన్వెల్తుదేశాల పత్రికలవారి సభలో ఇటీవల ఈ ప్రత్యేక చట్టాల ప్రసక్తి రాగా, అటువంటి చట్టములు నాగరిక దేశానికి పనిరావని తీర్మానించారు.

★

ఇంగ్లాండులో వైనాల్ పోరంభించిన కేంబ్రాడ్జ్ లేబర్ పార్టీ ప్రభుత్వానికి అమెరికా మరింత మిలిటరీ సహాయం చేస్తున్నది.

మార్షల్‌మిషన్ (కమ్యూనిస్టు) సేనలు ఇక ఎంతవరకు లేబర్‌పార్టీ పక్షం వహించగలరో చూడవలెను.

ఈజిప్టు బ్రిటన్‌తో మునుపు చేసుకున్న సంధిని రద్దుచేసినట్లు ప్రకటించింది. తరతరాలుగా వస్తున్న ఆంగ్లో ఈజిప్షియన్ సంబంధాలు ఈవిధంగా తెగ తెంపులైనవి.

సూయజ్ ప్రాంతంలోవుండే బ్రిటిష్ పటాలములకు సేవకు సహాయం చేసే ఈజిప్షియనులు కొందరు రాజీనామా చేస్తుండుట కనబడుతున్నది. ఆ పటాలముల కష్టము తాను లేనప్పుడు వదలిపెట్టినవారికి వేరే ఉద్యోగాలు ఈజిప్టు సర్కారు చూపిస్తుంది.

సుడాన్ (బ్రిటిష్ పాకిస్తాన్) రాజ్యాన్ని, ఈజిప్టు రాజు ఒకవేళనిలకడగా తీర్మానమై పోయింది. సూడాన్ ఈజిప్టులో భాగంకనుక, ఈజిప్టు పరిపాలకుడైన ఫరూక్ సుడాన్ ప్రాంతానికి పరిపాలకుడేనని ప్రకటన జరిగింది.

సూయజ్‌లో ఈజిప్టు పటాలములు మాత్రమే వుండవచ్చుననీ, ఇతరుల సేనలు వాటికి సహాయంగా వుంటవనీ, అట్లాంటిక్ ఒప్పందంలోని సమానప్రాయంగా టర్కీతో పాటుగా ఈజిప్టును తీసుకోవచ్చుననీ, దాని తాలూకు మధ్యప్రాచ్యరాజ్యాలలో ఈజిప్టు పాత్ర ప్రధానంగా వుంటుందనీ బ్రిటను తెలియజేసెను.

ఇందుకు ఈజిప్టు ఏమని సమాధానమిస్తుందో?

అమెరికా (ఫ్రాన్సు, టర్కీలతో కలిసి) పంపిన బ్రిటను పైన విధించిన ప్రతిపాదనలను ఈజిప్టు అంగీకరించింది.

(బ్రిటన్ - ఈజిప్టు తాజా వివరాలు మునుపు లోకాభిలో చర్చించబడినవి)

### నెల్లూరు సబుకోర్టులో

O. S. No 104 of 1951

రావర్ల వీరభద్రాయుడు .. —వాది.

(1) ఉండ్లూరు వెంకటసుబ్బారెడ్డిగారు ... —ప్రతివాదు.

(2) కూడం శ్రీనివాసులుగారికి:—

సదరు వెంబడులో వాది మీ వగైరాలమీద ప్రోనోటు వయిదాకు రాబట్టుకొనుటకు దావా తెచ్చినందుకు మీకు నోటీసు నిమిత్తం తే 25—10—51 దీకి వాయిదా వేయబడి వున్నది. సదరు విషయమై మీకు యేమైనా ఆక్షేపణ వున్నయెడల వాయిదాకోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరయి తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానింపబడునని రూఢిగా తెలుసుకోవలెను.

—పి. వి. కృష్ణయ్య - వాదిఅడ్వకేటు.

### బందరు సబు కోర్టులో

O. P. No. 2 of 1951

1. తలారి లక్ష్మణరావు 2యీ వత్ మోహన రావులు (మైII గాII) కోంపల్లి పురుషోత్తం ... —పిటీషనర్లు—వాద్లు,

1. దండమూడి పట్టాభిరామయ్య పెనుమచ్చ 4. జమ్ములమడక దత్తాత్రేయులు హోరగుడి 20. చల్లా పున్నయ్య.

—రెస్పాండెంట్లు—ప్రతివాదులు.

యీ వెంబడు పావరు పిటీషనులో పై రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తము 3-11-51 తేదీకి వాయిదా వేసినారు ఆక్షేపణ యున్నవారు వాయిదారోజున 10 గంటలకు పై కోర్టువారివద్ద ఆక్షేపణలు తెలుపుకోనియెడల ఏకపక్షంగా తీర్మానించబడును.

—కె. యస్. నారాయణరావు, పిటీషనుదారుల అడ్వకేటు.




## దీపావళి పండుగకు

కొత్తరకములు

తగ్గింపు ధరలతో తెప్పించి యున్నాము




ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఒకసారి దయచేయండి

—ప్రొప్రయిటరు: కె. వెంకటసుబ్బయ్య.


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.